క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కామేపల్లి: కొత్తలింగాల సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా కొత్తలింగాల సబ్ స్టేషన్ పరిధిలోని కొత్తలింగాల, పాతలింగాల, గోవింద్రాల, పండితాపురం ఫీడర్లకు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలన్నారు.

నేడు పుస్తకావిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో గురువారం ఆ కళాశాల భూ దాత శ్రీరామభక్త గెంటేల నారాయణరావు సంగ్రామ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన మనువరాలు శివ చైతన్య ట్రస్ట్ చైర్మన్ కొలిపాక అన్నపూర్ణ తెలిపారు. బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాగా, కార్యక్రమానికి ముగ్గురు మంత్రులను ఆహ్వానించినట్లు తెలిపారు.

డ్రైవర్ల సంఘంలో ముగ్గురికి స్థానం

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘంలో మరో ముగ్గురికి స్థానం కల్పించినట్లు తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ హకీం, పంతులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కోశాధికారిగా సయ్యద్ యాకుబ్, కో కన్వీనర్లుగా కొంగ శేఖర్, మహ్మద్ రఫీయుద్దీన్‌లకు కమిటీలో స్థానం కల్పించినట్లు చెప్పారు.

నియామకం

ఖమ్మం మామిళ్లగూడెం: వడ్డెర సంక్షేమ సంఘం ఖమ్మం నగర కన్వీనర్‌గా చింతల వెంకన్న నియమితులయ్యారు. బుధవారం సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల వీరబాబు, కుంచపు వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు రాయల సీతయ్య, కార్యదర్శి పల్లపు వెంకన్న నియామక పత్రం అందజేశారు. అనంతరం వెంకన్నను పలువురు అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపిక

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో నిర్వహించిన ఇంటర్వ్యూలో మెయిన్ టెక్ కంపెనీకి 51 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం కళాశాలలో విద్యార్థులను అభినందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, మెయిన్ టెక్ కంపెనీ హెచ్ఆర్ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఖమ్మంక్రైం: సీటీసీ అడిషనల్ డీసీపీగా పీ.వీ.గణేశ్ బాధ్యతలు బుధవారం స్వీకరించారు. అనంతరం ఆయన పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే గణేశ్‌కు పదోన్నతి లభించిన విషయం విదితమే.

సొసైటీ సస్పెన్షన్ ఉద్యోగుల నిరసన

ఖమ్మంరూరల్: తమను గత 30 నెలల క్రితం కక్షపూరితంగా ఉద్యోగాల నుంచి తొలగించారని మండలంలోని చినతండాలో గల ఏదులాపురం ప్రాథమిక సహకార సంఘం ఉద్యోగులు బుధవారం కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఉద్యోగాలు లేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కల్పించుకొని తమను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరారు. నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం

ఖమ్మంఅర్బన్: ఖమ్మంలోని దానవాయిగూడెంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఆటోడ్రైవర్ జి.నాగేశ్వరరావుకు చెందిన ఇల్లు దగ్ధమైంది. రోజులాగే బుధవారం నాగేశ్వరరావు ఆటోతో కిరాయి కోసం బయటకు, ఆయన భార్య నాగమణి కూలీ పనులకు వెళ్లింది. ఆ తర్వాత ఇంట్లో మంటలు చెలరేగి కట్టుబట్టలు సహా ఇల్లు కాలిపోయింది. ఇంట్లో దాచిన రూ.50 వేల నగదు సహా సామగ్రి కాలిపోగా, గ్యాస్ లీకేజీతోనే మంటలు వ్యాపించినట్లు భావిస్తున్నారు.

డీసీసీబీ డైరెక్టర్‌కు బెయిల్

ఖమ్మం లీగల్: కూసుమంచి మండలం జీళ్లచెరువులోనిఆలయ భూముల్లో మట్టి అక్రమ తవ్వకాల కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ నాయకుడు, డీసీసీబీ డైరెక్టర్‌కు ఇంటూరి శేఖర్‌కు బుధవారం న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఆలయ భూముల నుంచి అక్రమంగా మట్టిని తరలించారని దేవాదాయ శాఖ అధికారుల ఫిర్యాదుతో ఆయనను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఈమేరకు న్యాయవాది వి.శ్రీనివాసరావు ద్వారా బెయిల్ దాఖలు చేయగా, ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టిన నిందితులకు బెయిల్ ఇవ్వొద్దని పీపీ బి.శంకర్ వాదించారు. కాగా, ఇరుపక్షాల వాదనలు విన్నాక కోర్టు శేఖర్కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు విద్యార్థులను వారి తల్లిదండ్రులు వెంటపెట్టుకుని పరీక్ష కేంద్రాల వద్దకు తీసుకొచ్చారు. కేంద్రాల వద్ద తమ నంబర్లను కేటాయించిన గదులను చూసుకోగా.. సిబ్బంది తనిఖీ చేసి కేంద్రంలోకి పంపారు. చివరి నిముషంలో వచ్చిన విద్యార్థులు హడావుడిగా పరీక్ష కేంద్రంలోకి వెళ్లారు. ఒక్క నిముషం నిబంధన అమలులో ఉన్నందున ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పలు కేంద్రాల్లో లోపలికి అనుమతించలేదు. – సాక్షి ఫొటోగ్రాఫర్





పరీక్ష రాస్తున్న విద్యార్థులు



ఓ పరీక్షకేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది



పరీక్ష రాయడానికి వస్తున్న విద్యార్థినులు



టూటౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాలతో వెళ్తున్న డీఐఈఓ, సిబ్బంది



ఓ కేంద్రం వద్ద తల్లిదండ్రులతో పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు



కూసుమంచి: కస్తూర్బాలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

'గృహజ్యోతి'కి దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మంవ్యవసాయం: గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఖమ్మం ఎన్పీడీసీఎల్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ.సురేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1 నుంచి తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం అమలు చేస్తూ 'జీరో' బిల్లు అందిచనున్నామని తెలిపారు. గృహజ్యోతి పథకానికి అర్హులై ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారు, దరఖాస్తుల్లో వివరాలను పొందుపర్చని వారు మరోసారి దరఖాస్తు చేసుకునే ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని ఎస్ఈ తెలిపారు. విద్యుత్ కనెక్షన్ నంబర్, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డులను దరఖాస్తులో పొందుపర్చి ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో అందించాలని సూచించారు. ఒక వేళ దరఖాస్తు పెండింగ్‌లో ఉంటే పరిశీలన పూర్తయ్యే వరకు బిల్లుల వసూలుపై విద్యుత్ సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోరని పేర్కొన్నారు.

పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

నేలకొండపల్లి: రైతులు పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వేణుమనోహర్ సూచించారు. బుధవారం మండలంలోని అప్పలనరసింహాపురంలో గోపాలమిత్ర ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గోపాల మిత్రల ద్వారా రైతు ఇంటికి పశు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే రాయితీలను పొంది లబ్ధిపొందాలని, పశువుల పెంపకంపై రైతులు వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భాను, చెరువుమాధారం వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ బి.రాజు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ శంకరయ్య, స్వరూప, గోపాలమిత్రలు నారాయణ, ఆంజనేయులు, తాజ్, వెంకటేశ్వర్లు, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలగణపతి ఆలయంలో పూజలు

ఖమ్మం అర్బన్: నగరంలోని 10వ డివిజన్ ఇందిరానగర్ జంక్షన్‌లోని బాలగణపతి దేవాలయంలో బుధవారం సంకటహర చతుర్థి అభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకుడు గిరి, దేవాలయ అధ్యక్షుడు కార్యదర్శి బాజిన్ని వీరయ్య, తిరుపతిరావుల ఆధ్వర్యాన పూజలు నిర్వహించారు. పాల్గొన్న వందలాది మంది భక్తులకు విక్రమ్, ఆశాకుమారి దంపతులు అల్పాహార తీర్థ ప్రసాదాలు అందించారు.

కరుణగిరి మహోత్సవాలు ప్రారంభం

ఖమ్మంరూరల్: మండలంలోని నాయుడుపేటలో గల కరుణగిరి చర్చిలో బుధవారం కరుణగిరి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మత గురువులతో కలిసి కరుణగిరి చర్చి డైరెక్టర్ మాధ్యూవరప్రసాద్‌రాజు, రెక్టార్ సురేశ్‌లు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రాజు మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం మూడు రోజుల పాటు నిర్వహించే ఈ మహోత్సవాలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని చెప్పారు. మార్చి 2వ తేదీన బిషప్ ఉడుముల బాల ఆధ్వర్యాన ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మతగురువులు, ఫాదర్లు నవీన్, సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి

కామేపల్లి: ఇల్లెందులో గురువారం నిర్వహించే పార్లమెంట్ సన్నాహక సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కొత్తలింగాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవాలని,అందుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి



రఘునాథపాలెం: నాయకుల మోటార్ సైకిల్ ర్యాలీ

ఖమ్మంమయూరిసెంటర్/ కామేపల్లి/రఘునాథపాలెం: ఖమ్మంలో వచ్చే నెల 3, 4, 5న నిర్వహించే సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ యూనిటీ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కొయ్యల శ్రీనివాసు,పీవైఎల్ సంఘ ఖమ్మం డివిజన్ ఉపాధ్యక్షుడు మంద సురేశ్, సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి వర్గసభ్యులు ఎస్వి.రాకేశ్, గుగులోత్ తేజనాయక్, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యాన నిర్వహించిన ప్రదర్శనలో శ్రీనివాసు, పీవైఎల్ ఆధ్వర్యాన ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సురేశ్, కామేపల్లి మండలంలోని పండితాపురంలో మహాసభల బహిరంగ సభల విజయవంతం కోరుతూ చేసిన ప్రచారంలో రాకేశ్, తేజనాయక్, రఘునాథపాలెం మండలంలోని వేపకుంట్ల గ్రామంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఫాసిస్టు శక్తులను ఓడించడానికి ప్రజాస్వామిక శక్తులు ఐక్యమై ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే 3 విప్లవ పార్టీలు సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా, సీపీఐ(ఎంఎల్)ఆర్ఐ, పీసీసీ సీపీఐ(ఎంఎల్), విలీనమై సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మార్చి 3న సాయంత్రం ఐదు గంటలకు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో వేలాది మందితో బహిరంగ సభ, 4 5 తేదీలలో భక్తరామదాసు కళాక్షేత్రంలో ప్రతినిధులతో మహాసభ జరుపుతుందని, ఈ బహిరంగ సభకు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు సత్తిరెడ్డి, చల్లా రాజు, తాటి పాపారావు, రాయల నాగేశ్వరరావు, తుడుం ఝాన్సీ, ఆవుల మంగతాయి,కేశోతు లక్ష్మణ్, ధరావతు లక్ష్మణ్, పాపారావు, మేక రామనాథం, కూరాకుల నరసయ్య, కుప్పాల రామారావు, ప్రేమ్ సింగ్, మదార్ సాహెబ్, రామమూర్తి, ఆడెపుసత్యం, గుణగంటి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళాలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డులోని శ్రీ అంకమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకొచ్చి విరాళాలు సమర్పించారు. ఈమేరకు బుధవారం ఖానాపురం స్టేజీలోని ఓ హోటల్ యజమాని రామిశెట్టి శరత్‌బాబు, లలిత దంపతులు రూ.10,016లు, కైకొండాయిగూడెంకు చెందిన జక్కంపూడి సతీశ్‌బాబు, మమత దంపతులు రూ.10,116లను ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర బాధ్యులు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.50 వేలు..



విరాళం అందిస్తున్న దాత సురేశ్

ఖమ్మంఅర్బన్: నగరంలోని కైకొండాయిగూడెం స్టేజీ దగ్గర ఉన్న శ్రీ విశాలాక్షి సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో వచ్చే నెల 8న జరగనున్న మహా శివరాత్రి పండగ సందర్భంగా భక్తుల అన్నదాన కార్యక్రమానికి దాతలు నుంచి విరాళాలు స్వీకరిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు, కార్పొరేటర్ నాగండ్లకోటి తెలిపారు. ఈమేరకు బుధవారం కొండపర్తి సురేశ్ రూ. 50వేలు అందించినట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

కామేపల్లి: మండలంలోని పొన్నేకల్ గ్రామానికి చెందిన బొరిగొర్ల కోమరయ్య ఇటీవల మృతి చెందగా పొన్నేకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యాన బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సింహారెడ్డి, నాగండ్ల వెంకటేశ్వరరావు, వల్లభనేని అశోక్, మల్లేల వసంతరావు, దండగల నాగయ్య, అనుమంచినేని రమేశ్, బొరిగొర్ల రమేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి..



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: భారత రాష్ట్రపతిగా రెండు పర్యాయాలు పనిచేసిన డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ ఆదర్శప్రాయుడని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అన్నారు. బుధవారం రాజేంద్రప్రసాద్ 61వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, ఎర్రం బాలగంగాధర తిలక్, దిరిశాల వెంకటేశ్వరరావు, భూక్యా బాలాజీనాయక్, పాలకుర్తి నాగేశ్వరరావు, గజ్జెల్లి వెంకన్న పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి

ఖమ్మంమయూరిసెంటర్: అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసేలా చూడాలని మంత్రి రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని 59వ డివిజన్ దానవాయిగూడెంలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం జీఓ 58 ద్వారా క్రమబద్ధీకరణ అయిన గృహాలకు ఇంటి నంబర్ పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రులు

నేలకొండపల్లి: నేలకొండపల్లిలో ఓ ఫంక్షన్ హాల్ నిర్వహించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జానకిరామయ్య మనవరాలి వివాహానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు వేర్వేరుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేశ్, వెన్నపూసల సీతారాములు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, సాధు రమేశ్‌రెడ్డి, తుపాకుల వెలగొండస్వామి, వల్లాల రాధాకృష్ణ, మేకల వెంకటేశ్వర్లు, కడియాల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్‌కు సన్మానం



కండక్టర్‌కు స్వీట్ తినిపిస్తున్న దృశ్యం

ఖమ్మంమామిళ్లగూడెం: ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఓ కండక్టర్‌ను ప్రయాణికులు సన్మానించారు. మహబూబాబాద్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తూ గురువారం ఉద్యోగ విరమణ చేయనున్న పుసులూరి కోటయ్యను బుధవారం ఖమ్మంలోని పాత బస్టాండ్‌లో ప్రయాణికుల ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. కోటయ్య సుదీర్ఘకాలంగా ఖమ్మం – మహబూబాబాద్‌లో రూట్‌లో పనిచేశారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించిన పలువురు ప్రయాణికులతో అనుబంధం ఏర్పడింది. కార్యక్రమంలో బస్‌స్టేషన్ మేనేజర్ జి.రామకృష్ణ, కంట్రోలర్లు సీహెచ్ రామయ్య, కృష్ణ, ఆర్టీసీ సిబ్బంది దేశబోయిన రామకృష్ణ, అనురాధ, ప్రయాణికులు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, ఆరెంద్ర సాంబశివ, సలీం తదితరులు పాల్గొన్నారు.

డీసీఓకు..



మురళీధర్‌రావును సన్మానిస్తున్న డీసీసీబీ చైర్మన్, సీఈఓ తదితరులు

ఖమ్మంవ్యవసాయం: జిల్లా సహకార అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వంకాయలపాటి మురళీధర్‌రావును జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) ప్రధాన కార్యాలయంలో బ్యాంకు పాలక వర్గం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించింది. బుధవారం బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో ఆయనను సన్మానించారు. ఈ సమావేశంలో నూతన డీసీఓ తొలిసారిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ అబీద్ ఉర్ రెహమాన్, డైరెక్టర్లు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

'బోడేపూడి' జయంతి

ఖమ్మంమయూరిసెంటర్: పేద ప్రజల డాక్టర్‌గా పేరొందిన చిన్న పిల్లల వైద్యుడు బోడెపూడి శ్రీకాంత్ 55వ జయంతి వేడుకల సందర్భంగా నగరంలోని బాలాజీనగర్‌లో ఉన్న ఓ ఆస్పత్రి వద్ద బుధవారం వైద్య శిబిరాన్ని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంలు ముఖ్యఅతిథులుగా హాజరై శ్రీకాంత చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోడెపుడి శ్రీకాంత్ సతీమణి మాధురి, కుమారుడు శశాంక్, కుమార్తె వినీల తదితరులు పాల్గొన్నారు.

టైలర్స్ డే వేడుకలు



ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్లు

నేలకొండపల్లి: మండల కేంద్రంలో నవభారత్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన బుధవారం జాతీయ టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. రెడీమెడ్ ప్రవేశంతో దర్జీల బతుకులు దుర్భరంగా మారాయన్నారు. ప్రభుత్వం ఆలోచించి టైలర్లకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విశ్వనాథం, ఉపాధ్యక్షుడు తుమ్మా వెంకట్రావ్, కార్యదర్శి అప్పారావు, మురళి, దాదామియా, సుబ్బారావు, యల్లేశ్, గౌస్, హరి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం

ఖమ్మం మామిళ్లగూడెం: బీఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బుర్ర ఉపేంద్ర సాహు అన్నారు. బుధవారం స్టేషన్‌రోడ్‌లోని జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మనువాద అధిపత్యకులు పార్టీలు బహుజనులను జెండాలు మోయడానికి వాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, ఉదయ్, కృష్ణ, నాగేశ్వరావు, నాగరాజు, రజిని, శ్రీనివాస్‌గౌడ్, ఉపేందర్, విజయ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సైన్స్ డే సంబరాలు

భారత భౌతికశాస్త్ర పితామహుడు, రామన్ ఎఫెక్ట్ సృష్టికర్త సర్ సీ.వీ.రామన్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సైన్స్ డే సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల యాజమాన్యాలు సైన్స్‌డే ప్రాధాన్యతను వివరించారు. సైన్స్ ఎక్స్‌పోలో పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించి ప్రశంసించారు. అలాగే వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. – సాక్షి నెట్‌వర్క్



తిరుమలాయపాలెం: జెడ్పీ పాఠశాలలో సైన్స్ ప్రయోగాలను పరిశీలిస్తున్న డీఈఓ సోమశేఖర శర్మ



హార్వెస్ట్‌లో బెలూన్లు ఎగరేసి వేడుకలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి తదితరులు



రెజొనెన్స్ ఇన్ఫోలోని సైన్స్ ఎక్స్‌పోలో పాల్గొన్న డైరెక్టర్లు నాగేంద్రకుమార్, నీలిమ, శ్రీధర్‌రావు



ఖమ్మంక్రైం: శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో..



నేలకొండపల్లి: బుద్ధారంలో ప్రయోగాలను వివరిస్తున్న ఉపాధ్యాయుడు సురేశ్



ఖమ్మంరూరల్: గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో పాల్గొన్న విద్యార్థినులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండంత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957